# బూటకం

**— బాలం వెంకట్రావు**

భళ్ళు భళ్ళున దగ్గింది కుక్కిమంచంలో పడివున్న వీరమ్మ. ఆ దగ్గు ముప్పుకి అటు ఇటు ఊగింది తాళ్ళు తెగిపోయి వదులుగా వ్రేలాడుతున్న నులకమంచం.

ఆ మంచంలో వున్న రోగి వయస్సు ఆ మంచం వయస్సు కంటె రెట్టింపు. మంచం వయసు మూడు పదులు. ఆ మంచానికీ వీరమ్మ అనబడే కట్టెకు అవినాభావ సంబంధముంది. మంచం పుట్టినప్పటినుంచీ తనే పడుకునేది. ప్రస్తుతంకూడ అందులోనే గడుపుతోంది. శేషజీవితం అనుకుంటోంది వీరమ్మ అప్పుడప్పుడు తనను తన భర్త వదిలిపోయినా తనను ఈ మంచం వదిలిపోలేదని ఒక్కోసారి కిర్రుకిర్రుమని తనని పరామర్శిస్తుంది. అప్పుడు తనకు ఎంతో ఆనందం. అందుకే ఆ మంచమంటే తనకు ప్రేమ. తను వెళ్ళిపోతే తనతోపాటు ఆప్తురాలైన మంచాన్ని దీసుకుపోవాలి.

పొద్దెక్కింది.

నీరసంగా వున్న వీరమ్మ ప్రేవులు గోల మొదలెట్టాయి.

అధికమైంది వీరమ్మకు ఆకలి బాధ.

"అమ్మా!.... సావిత్రీ!" నూతిలోంచి వచ్చింది పిలుపు

మరో కంఠం పలకలేదు.

మళ్ళీ కేకేసింది.

"అమ్మా! సావిత్రీ! నాకాకలవుతోంది. కొంత ముద్ద పడెయ్యమ్మా!"

సమాధానం లేదు.

మరల కేకేసింది.

"ఏం! కొంపలంటుకు పోయినట్లు ఏమిటా గావుకేకలు!" రుస రుస లాడుతూ వచ్చింది అవతలి కంఠం, ఆ కంఠం వీరమ్మ కోడలిది.

"ఆ ఏం లేదమ్మా! ఆకలవుతూంది. కొంత ముద్ద పడేస్తే తిందామని..."

"ఊఁ! ఈ మాత్రందానికే నేమిటి!" లోనికి వెళ్ళిపోయింది విసురుగా. విసుక్కుంటూ.

కోడలి మాటలతో సగం కడుపు నిండిపోయింది వీరమ్మకు.

* * *

జిలేబి తినాలని కోరిక పుట్టింది వీరమ్మకు. పళ్ళలతో ఇచ్చేస్తే అపురూపమంటూ తినేయాలన్నంత ఆతృతగా వుంది. కాస్త జిలేబి తింటేచాలు తర్వాత చచ్చిపోయినా ఫర్వాలేదు. ప్రాణం హాయిగా ఉంటుంది అనుకుంది.

"అమ్మా! సావిత్రీ!" కేకేసింది.

సమాధానంలేదు.

"అమ్మా! సావిత్రీ!" మళ్ళీకేక

ఎవరూ పలకలేదు.

మళ్ళీ పిల్చింది.

"ఏం? ఏంకావాలేమిటీ? అస్తమానూ చంపుకు తింటున్నావ్! పోతూ పోతూ వెనకాల కాస్త పడేసిందేమి లేదుగాని వత్తిళ్ళు వత్తాలి వత్తిళ్ళు" – రుసరుసలు.

కొంచెం తటపటాయించింది. ధైర్యం చేసి చివరకు అంది, "ఏంలేదమ్మా!.... కొంత.. జిలేబి....తినాలనుందమ్మా!...."

"జిలేబిలు జీళ్ళు తేవటానికి ఇక్కడెక్కడా కొట్టులేదు. దూరం"

బ్రమాన్పడిపోయింది వీరమ్మ.

విసవిస వెళ్ళిపోయింది సావిత్రి లోనికి.

ఆరోజు రాత్రి ....

"నాకు కొంత జిలేబి తినాలనుందిరా." కొడుకుతో తల్లి.

"ఖాళీ చూసుకుని పట్టుకొత్తాలే!"

కొడుకు మాటలతో కొంత తృప్తి కల్గింది తిన్నట్టే అన్పించింది. సంతోషంతో చూసింది కొడుకు కళ్ళల్లోకి.

వారం రోజుల తర్వాత...

"మామ్మా! చిన్నాన్న ఉత్తరం ఏసాడు" మనుమరాలు పరుగెత్తి వచ్చింది కాగ్దుతో

"ఏటమ్మా! ఉత్తరమా? ఏమని రాసాడు?... ఏదీ?" తీసుకుంది వీరమ్మ.

"సువ్వేం సదువుతావ్ మామ్మా నేను సదువుతా నిలాగియ్!" లాక్కుంది మనుమరాలు

"నామతి మండిపోను .... సదువమ్మా ... సదువు." అంది ఆత్రుతతో.

అమ్మకు, అన్నగార్కి,

సుబ్బారావు నమస్కారములు. ఇక్కడంతా క్షేమము అక్కడంతా క్షేమమని తలుస్తున్నాను నేను వద్దామనుకుంటున్నాను. కుదరక రావటంలేదు. నేను రాలేదని ఏమీ అనుకోవదు ఇంతేసంగతులు.

ఇట్లు.
సుబ్బారావు

"హుం. నేను వచ్చాను కాదని ఏమి అనుకోవద్దు అవును. నేను సుట్టందాన్ని కదూ! ఏమన్నా అనుకుంటాను. బిడ్డలు ఎక్కడి బిడ్డలు. ఎక్కడిలోకం ఓ చోట తల్లి అనేదుంది అన్న అజే లేదు కోడలని కోడలూ విసవిసలూ రుసరుసలూ తో, సూత్తాంది. ఎందుకీ మాయదారి బతుకు!"

## "విద్యార్థి"!!

విద్యార్థి! విద్యార్థి!
భావిరథ సారథి!
వర్ధిల్లు వర్ధిల్లు!
ప్రగతి సంవర్ధీ! —

అజ్ఞాన తిమిరాన్ని
అంత మొందించి
విజ్ఞాన చంద్రికల
వెలిగించు జ్యోతి! —

అన్యాయం అవినీతి
పడుగు పేకల చేసి
ఛాందసత్వం శిర
చ్ఛేదనం చెయరా! —

కష్ట కార్పణ్యాల
క్షుద్ర శక్తులు వీడి
అక్షయమ్మగు అభ్యు
దయ పథము నడవరా —

భావాలలో భవిత
మనసులో మమత
సమత పుట్టిన యిల్లు
చదువు కావాలిరా! —

నీతి నిశితాస్త్రమై
అవినీతి చీల్చరా
"మంచి" అనే దారాన
మనుషులను గూర్చరా! —

కుల మతాలకు చోటు
లేని జగతికి పదరా
భావి నందన వనము
నిర్మించ రారా!!

— అవనిగడ్డ సూర్యప్రకాష్

వీరమ్మ స్వగతం నిరాశ నిస్పృహ.
కారు పట్నకు వెళ్ళిపోయింది మనసు రాలు
హృదయం బరువెక్కింది వీరమ్మకు
సాయంకాల సమయం.
శక్తినంతా కూడగట్టుకుని కర్ర ఆసరాతో నిల్చుంది
బయటికి నడిచింది.
వాకిట్లో పిల్లలు ఆడుకొంటున్నారు.
కొంత దూరం నడిచింది
రావిచెట్టు వద్దకొచ్చే సరికి కాళ్ళు లాగాయి
కూర్చుంది.
లేచి నిల్చుంది.
మరల నడక ఆరంభించింది.
కాలువ గట్టుకు చేరుకుంది.
రేవులోకి దిగింది.
"అంబమ్మగోరా! ఆగండాగండి!" పరుగెత్తుకు వచ్చింది రత్తాలు
నాయువెంది వీరమ్మ.
"ఏంటిలాంటి పనికి పూనుకున్నారు?" రెక్క పట్టుకుని పైకి లాక్కొచ్చింది.
వీరమ్మ కళ్ళల్లో నీళ్ళు.
నడిపించుకుంటూ ఇంటికివచ్చింది రత్తాలు.
శుక్రవారప్పూట మమ్మల్నొదిలిపెద్దామనా, ఏంటి!' కోడలి కేక.
"నీకేంలోటు చేసామనమ్మా నీకీ బాధ?" కొడుకు ప్రేమ
అన్నింటికీ వీరమ్మ మౌనం.
"రేపు ఎంత పనున్నా జిలేబి తెచ్చిపెడతాలె" తల్లి చిన్న కోరికని తీర్చటానికి కొడుకు హామీ.
రాత్రి ....
అర్ధరాత్రి .... నిశిరాత్రి. గాఢ నిద్రలో వున్నారు అందరూ.
దాహం దాహం.
వీరమ్మకు విపరీతమైన దాహం.

"అమ్మా! సావిత్రీ!' గొంతు పెగుల్చుకుని పలికింది మాట.
పలకలేదు
"అమ్మా! సావిత్రీ!" మరల కేక.
ఎవరూ పలకలేదు
తడారిపోతోంది గొంతు.
పిడచకట్టుకుపోయింది నాలుక.
మాట రావటంలేదు.
"అమ్మా! సావిత్రీ! కాస్త మంచి నీళ్ళియ్యమ్మా! ...అబ్బాయ్ కృష్ణమూర్తీ! దాహమేస్తోంది కాసిన్ని మంచినీళ్ళియ్యరా! దాహం. దాహం వేస్తుదిరా. దాహం... దా... హం....' ఆగిపోయాయి మాటలు.
పూర్తిగా ఆగిపోయాయి.
ఇంకొక్క ముక్కకూడా అవసరంలేదు.
భళ్ళున తెల్లారింది
వనారా ఊడ్చదామని వచ్చిన సావిత్రి చలనం లేని వీరమ్మను చూచి కెవ్వుమంది.
భర్త పరుగెత్తి వచ్చాడు.
గ్రహించాడు విషయం.
గొల్లుమన్నారు అందరూ.
పట్నంలో రెండో కొడుకు సుబ్బారావుకి కబురెళ్ళింది. వెంటనే కుటుంబ సమేతంగా వచ్చేసాడు ఆ కొడుకు.
"తల్లి ఫోటో ఇంట్లో వుండాలి" అని ఫోటోగ్రాఫరుని రప్పించి వీరమ్మ శవాన్ని ఫోటో తీయించాడు సుబ్బారావు.
ఇంట్లో తల్లి ఫోటో వ్రేలాడగట్టి పూలదండ అలంకరించాడు సుబ్బారావు.
పెద్దకర్మ రోజున అత్తగారికి పిండంలో ప్రేమతో జిలేబి పెట్టింది కోడలు సావిత్రి.
అన్నీ ఘనంగా జరిపారు తల్లిపట్ల కొడుకులకున్న ప్రేమనీ, అత్తగారిపట్ల కోడలకున్న ఆదరణని తెగపొగిడేసి, తిని పోయారు అంతా!

★